క్లుప్తంగా

ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పెద్దవూర : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని పులిచర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి స్థానాన్ని ఎస్సీ సామాజిక వర్గానికి కల్పించాలని గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ సరోజ పావనికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు సర్పంచ్ అభ్యర్థి స్థానాన్ని ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బుడిగపాక నాగేంద్రలక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు బుడిగపాక సత్యనారాయణ, జిల్లా కొండల్, బొల్లంపల్లి వెంకన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

హాలియా : పట్టణంలోని సాగర్ ఎడమ కాల్వ సమీపంలో ఉన్న శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీని సోమవారం లెక్కించారు. హుండీ ద్వారా రూ.26,780 ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ముజ్జ శ్రీహరి, అంకిశెట్టి శంకర్, రమేష్, పిల్లి తిరుపతయ్య, మంద నర్సిరెడ్డి, గౌరవ సలహాదారులు పిట్టల శంకర్, ప్రధాన కార్యదర్శి వర్ర వెంకట్‌రెడ్డి, పూజారి వినోద్, నాయకులు కాకునూరి చిన్న నారాయణ, బందెలి సైదులు, పరకాల శ్రీనివాస్‌రెడ్డి, పల్‌రెడ్డి సత్యనారాయణ రెడ్డి, కొమ్మనబోయిన చంద్రశేఖర్, పాండు నాయక్, జంపాల అనంతయ్య, పాపారావు, లక్ష్మణ్, బూడిద గోవింద్, నడ్డి బాలరాజు, మాదవరం నరేందర్‌రావు పాల్గొన్నారు.

బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరం

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి: మండల కేంద్రానికి చెందిన బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. కొండమల్లేపల్లికి చెందిన బత్తుల జ్ఞానేశ్వర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా సోమవారం వారి ఇంటికి వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడారు. ఆయన వెంట నాయకులు కేసాని లింగారెడ్డి, రమావత్ తులసిరాం, సత్యం, జోహార్‌లాల్, వెంకటయ్య, వెంకటేష్ తదితరులున్నారు.

12న ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం

కొండమల్లేపల్లి: మాదిగ ఉప కులాల వర్గీకరణ పోరాటంలో భాగంగా ఈనెల 12న నల్లగొండ జిల్లా కేంద్రంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అన్నెపాక సంజీవ మాదిగ పేర్కొన్నారు. సోమవారం కొండమల్లేపల్లిలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అందుగుల సీతయ్యమాదిగ, ఎర్ర ప్రసాద్‌మాదిగ, అన్నెపాక సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని వినతి

మిర్యాలగూడ : తమ భూమిలోకి ఇతరులు ప్రవేశించకుండా చూడాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని త్రిపురారం మండలంలోని అల్వాల్‌పాడు గ్రామానికి చెందిన గుడిపాటి నారాయణమ్మ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌ను కోరారు. సోమవారం నారాయణమ్మ తన కుటుంబసభ్యులతో కలిసి సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందచేశారు. ఆమె వెంట భర్త శ్రీనివాస్, కుటుంబసభ్యులు ఉన్నారు.

వరిసాగులో ఆధునిక పద్ధతులు అవలంబించాలి

- కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావు



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్రీనివాసరావు

త్రిపురారం: వరి సాగులో రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించాలని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) కంపాసాగర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం త్రిపురారం మండలం నీలాయిగూడెం గ్రామంలోని రైతు వేదికలో కేవీకే కంపాసాగర్ ఆధ్వర్యంలో రైతులకు వరి సాగులో నేరుగా విత్తే పద్ధతిపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నేరుగా వరి విత్తనాలు విత్తడం వల్ల భూమిని కాపాడుకోవడంతోపాటుగా పెట్టుబడి ఖర్చులు తగ్గి రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చన్నారు. నీలాయిగూడెం గ్రామంలో నేరుగా విత్తే విధానంపై రైతులు సాగు చేసిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.

ముమ్మరంగా పన్ను వసూళ్లు

- కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన యంత్రాంగం
- ప్రత్యేక బృందాల నియామకం
- మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు



మిర్యాలగూడలో ఆస్తి పన్ను వసూలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు వేచి చూడకుండా పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని ఇటీవల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ ప్రత్యేక అధికారి, అడిషినల్ కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్ తోపాటు మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో యంత్రాంగం ఆ దిశగా చర్యలు చేపడుతోంది. దీంట్లో భాగంగా పన్నుల వసూళ్లకు మున్సిపాలిటీలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలతో పాటు నివాస, నివాసేతర నిర్మాణాలను నుంచి పన్నులు వసూలు చేస్తున్నారు.

పన్నుల వసూళ్లకు ప్రత్యేక బృందాలు..

ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేందుకు రెండు నెలల సమయం మాత్రమే ఉంది. ఇప్పటి వరకు మున్సిపాలిటీకి రావాల్సిన ఆస్తి పన్ను బకాయిలు వసూళ్లు మాత్రం సగానికి కూడా దాటలేదు. దీంతో మున్సిపల్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా మున్సిపాలిటీలో 48 వార్డుల్లో నివాస గృహాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య, సముదాయాల నుంచి పన్నులు వసలూ చేయడానికి ఐదు బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో బిల్ కలెక్టర్‌తోపాటు వార్డు ఆఫీసర్లు, ముగ్గురు ఇతర సహాయకులు, మున్సిపల్ రెవెన్యూ విభాగంలో పనిచేసే అధికారులు కూడా ఉన్నారు. నల్లా బిల్లు బకాయిల వసూళ్లకు మరో ఐదు టీమ్‌లను ఏర్పాటు చేశారు. వీరంతా ఉదయం 8గంటల నుంచే పన్నుల వసూళ్లకు తిరుగుతున్నారు. ఈ క్రమంలో మొండి బకాయిదారులకు అధికారులు రెడ్ నోటీసులను జారీ చేస్తున్నారు. తయా పన్నులు పూర్తి స్థాయిలో చెల్లించకుంటే ఆస్తులను జప్తు చేస్తామని ఆ నోటీసులో అధికారులు పేర్కొటున్నారు.

అంశం	డిమాండ్	వసూలైంది
ఆస్తి పన్ను	రూ.25.77కోట్లు	రూ.5.76 కోట్లు
నల్లా బకాయిలు	రూ.10.98 కోట్లు	రూ.43 లక్షలు
ట్రేడ్ లైసెన్స్ బకాయిలు	రూ.24 లక్షలు	రూ.12లక్షలు

పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించాలి



మున్సిపాలిటీలో పెద్ద మొత్తంలో ఆస్తి పన్ను, నల్లా బిల్లుల బకాయిలు ఉన్నవారికి రెడ్ నోటీసులను జారీ చేస్తున్నాం. పన్నులను చెల్లించకుంటే వారి ఆస్తులను జప్తు చేస్తాం. పట్టణ ప్రజలు పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి.

– మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

అద్దె బకాయిలు చెల్లించని షాపులకు తాళాలు



అద్దె బకాయిలు వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ఏడాదిన్నర కాలం నుంచి అద్దె బకాయిలు చెల్లించని ఎనిమిది షాపులను సోమవారం మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ ఆదేశాల మేరకు మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో తాళాలు వేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, ఆర్ఓ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ పట్టణంలోని సాగర్ రోడ్డులో గల మున్సిపల్ కాంప్లెక్స్‌లోని 8 షాపుల వారు మొత్తం 10 లక్షల 89 వేల రూపాయల వరకు చెల్లించాల్సి ఉందన్నారు. వీరికి నోటీసులు కూడా జారీ చేసినప్పటికి పట్టించుకోకపోవడంతో తాళాలు వేయాల్సి వచ్చిందన్నారు. అయితే అందులో ఐదు షాపుల నిర్వాహకులు బకాయిలు రాత్రి వరకు చెల్లించారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ సాజిద్, జూనియర్ అసిస్టెంటు మాజీద్, బిల్ కలెక్టర్ వేముల శ్రీనులతో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళిచారి

హాలియా : కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళిచారి అన్నారు. హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో కొత్తపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు తాము పండించిన కందులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చి తగిన మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సరిత, మార్కెట్ సెక్రటరీ వెంకట్‌రెడ్డి, ఏఈఓ కళ్యాణ్, సిబ్బంది శంకర్, జానకిరాములు, శ్రీనయ్య, అయుబ్‌ఖాన్, మత్తయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ధృక్పథం అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న రవినాయక్

దేవరకొండ : విద్యార్థులు చదువుతోపాటు సామాజిక ధృక్పథం అలవర్చుకోవాలని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి అన్నారు. సోమవారం కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ తెలంగాణ గాయకుడు వెంకట్‌రెడ్డితో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడారు. అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాకుండా పాటలు పాడి విద్యార్థులను చైతన్య పర్చారు. సాంస్కృతిక అంశాలపై కూడా దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల స్థల దాత మునగాల కొండల్‌రావు 125వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జి.కోటయ్య, లింగమయ్య, ప్రభాకర్, లింగారెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

'చలో ఇందిరాపార్క్'కు తరలిన ప్రజా సంఘాల నాయకులు

మిర్యాలగూడ : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఇందిరా పార్క్ కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు సోమవారం తరలివెళ్లారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడావత్ రవినాయక్, నూకల జగదీశ్‌చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి, అయూబ్, చౌగాని సీతారాములు, పోలెబోయిన వరలక్ష్మీ, కరీమున్నీసా పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం.. వజ్రాయుధం లాంటిది



సమాచార హక్కు చట్టం ప్రచార సమితి సభ్యులకు గుర్తింపు కార్డులు అందిస్తున్న రాజు

దేవరకొండ : సామాన్యుడి చేతిలో సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిదని సమాచార హక్కు చట్టం ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాట్రావత్ రాజు అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని రహదారి బంగ్లాలో సమాచార హక్కు చట్టం ప్రచార సమితి సభ్యులకు ఆయన గుర్తింపు కార్డులు అందజేసి మాట్లాడారు. సమాచార హక్కు చట్టం –2005 ద్వారా పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం, అవినీతిని అరికట్టడం సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సలహాదారు ఉప్పల ఓంకారం, ఏనుగుల వెంకటేశ్వర్లు, రమేష్‌నాయక్, సురేష్, హరీష్, ఉన్నారు.

చెస్‌లో సాగర్ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో హెచ్‌ఎం, పీఈటీ

నాగార్జునసాగర్ : రాడికల్ చెస్ అకాడమీ సూర్యాపేట వారు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో నిర్వహించిన చెస్ పోటీలలో తెలంగాణ జెన్‌కో నాగార్జునసాగర్ డీఏవీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. చెస్ అండర్–7 బాలికల విభాగంలో వై.కార్తీకయశ్విని ప్రథమ బహుమతి పొందింది. అండర్–13 బాలికల విభగంలో సీహెచ్. తపస్వి, అండర్–9 బాలుర విభాగంలో వై.హిమాన్స్‌రెడ్డి ద్వితీయ బహుమతులు పొందారు. అండర్–11 బాలుర విభాగంలో ఎం.శ్రీకాంత్ ద్వితీయ బహుమతి సాధించాడు. బహుమతులు పొందిన విద్యార్థులను టీజీ జెన్‌కో సీఈ వి.మంగేష్‌కుమార్, ఎస్ఈ రఘురాం, డీఏవీ పాఠశాల ఏఆర్ఓ జీఆర్‌కే ప్రసాద్, హెడ్‌మాస్టర్ విసుదేవ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న భాస్కర్‌రావు, విజయసింహారెడ్డి తదితరులు

మిర్యాలగూడ : పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ సిగిలంబట్ల హరీష్ తండ్రి రిటైర్డ్ ఏఎస్ఐ సిగిలంబట్ల సత్యానారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఆస్ట్రేలియా దేశం నుంచి కుటుంబ సభ్యులు రావాల్సి ఉండడంతో మృతదేహాన్ని నల్లగొండ ఆస్పత్రిలోని ఫ్రీజర్‌లో భద్రపరిచి, సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని స్వగృహానికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు అక్కడికి చేరుకొని సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట ఆంగోతు హతీరాంనాయక్, చౌగాని భిక్షంగౌడ్, ఎండి.షోయబ్, ఎలగుబెల్లి కృష్ణమూర్తి, విలేకరులు నాజీమ్, రామకృష్ణ, బాలాజీరావు, మనోజ్, ఇండ్ల గణేష్, వెంకట్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

గుర్రంపోడు: కనగల్ వాగు నుంచి కొప్పోలు గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు గుర్రంపోడు ఎస్ఐ పి.మధు తెలిపారు. కొప్పోలు బస్టాండ్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో రెండు ట్రాక్టర్ల ఇసుక లోడ్‌లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పెద్దగట్టు జాతర వాల్ పోస్టర్ విడుదల



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న చైర్మన్ నర్సయ్యయాదవ్, నాయకులు

మిర్యాలగూడ టౌన్ : సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లిలో జరగనున్న లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర వాల్ పోస్టర్‌ను ఆలయ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవనంలో సోమవారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు మురళియాదవ్, గుండెబోయిన నాగేశ్వర్‌రావు, బంటు సైదులు, పబ్బతి కోటయ్య, అంజి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు ముసాయిదా విడుదల



అడవిదేవులపల్లి : ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ రమేష్ తదితరులు



త్రిపురారం : ఓటరు జాబితా విడుదల చేస్తున్న ఎంపీడీఓ విజయకుమారి తదితరులు

త్రిపురారం : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి త్రిపురారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఓటరు ముసాయిదా జాబితాను త్రిపురారం ఎంపీడీఓ విజయకుమారి అధికారులతో కలిసి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితా అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ మహేష్, సిబ్బంది శివ, మంజుల, మణి తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎంపీటీసీ, జెడ్పీటీసీల ఓటరు జాబితాను ఎంపీడీఓ రమేష్ సోమవారం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు అమీర్ అలీ, వెంకట్‌రెడ్డి, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై ప్రమాదకరంగా పంటల నూర్పిళ్లు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



చామలోనిబావి గ్రామ సమీపంలో రోడ్డుపై నూర్పిడిలు

గుర్రంపోడు : రోడ్లపైనే కంది పంట నూర్పిడిలు చేస్తుండడంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. మండలంలో అన్ని బీటీ రహదారులపై ప్రస్తుతం కంది నూర్పిడులు జరుగుతున్నాయి. వరి ధాన్యం ఎండపోయడం, ఇతర పంటల నూర్పిడులు రోడ్లపైనే జరగడం సాధారణమైపోయింది. మండలంలో ప్రధానంగా కొప్పోలు నుంచి చండూరు రోడ్డుకు వెళ్లే రోడ్లపై నూర్పిడులు నిత్యం జరుగుతున్నాయి. రోడ్లపై నూర్పిడుల వల్ల ద్విచక్ర వాహనాల చక్రాల్లో కంది కట్టె చిక్కుకోవడం, తూర్పార పట్టేటప్పుడు దుమ్మంతా ప్రయాణికుల కళ్లలో పడి తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. రోడ్డుపైనే అడ్డంగా పెట్టిన రాళ్లను తొలగించకపోవడం, పొట్టును కుప్పలుగా రోడ్డుపై వదిలేయడం వల్ల గాలి వీచినప్పుడల్లా ప్రయాణికుల కళ్లలో దుమ్ము చేరి అనారోగ్యం పాలవుతున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకుని రోడ్లపై కల్లాల ఏర్పాటును నివారించాలని పలువురు కోరుతున్నారు.

కుక్కల నియంత్రణకు చర్యలు



కుక్కలను పట్టుకుంటున్న స్వతంత్ర సంస్థ సిబ్బంది

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో కుక్కల బెడదను నియంత్రించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ తెలిపారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలో కుక్కలను పట్టించి స్టెరిలైజేషన్ కేంద్రానికి తరలించే కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో గతకొంతకాలంగా కుక్కకాటుకు గురైన ప్రజల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో కుక్కల నియంత్రణకు హైదరాబాద్‌లోని రామంతపూర్‌కు చెందిన స్వతంత్ర్య అనే సంస్థ నిర్వాహకులతో మాట్లాడి ఇక్కడికి రప్పించినట్లు తెలిపారు. 19 కుక్కలను పట్టించి నల్లగొండలోని స్టెరిలైజేషన్ కేంద్రానికి పంపించి ఇంజక్షన్లు వేయించామన్నారు. వీధి కుక్కలతో పాటు పెంపుడు కుక్కలకు కూడా స్టెరిలైజేషన్ చేయిస్తామని తెలిపారు.

వద్దిపట్లలో విషాదఛాయలు

పెద్దఅడిశర్లపల్లి: మండలంలోని వద్దిపట్ల గ్రామానికి చెందిన వేముల యాదగిరి, వేముల ఆంజనేయులు(32) బతుకుదెరువు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా ఉయ్యలచింతలో బ్లాస్టింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం పనులు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బ్లాస్టింగ్ జరిగి ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందగా, యాదగిరి తీవ్రగాయాలై చికిత్స పొందుతున్నాడు. ఇద్దరు అన్నదమ్ములలో ఒకరు మృతి చెందడం, మరొకరు చావు బతుకలతో కొట్టుమిట్టాడుతుండటంతో వద్దిపట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఆలయ ద్వితీయవార్షికోత్సవం

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని మహిషాసురమర్థిని అమ్మవారి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఆలయ ప్రధాన ఆర్చకుడు వెల్లటూరి రాంమోహన్‌శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం



మాట్లాడుతున్న బుడిగ వెంకటేష్

పెద్దఅడిశర్లపల్లి : రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించే వరకు ఎస్ఎఫ్ఐ పోరాటాలు చేస్తూనే ఉంటుందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. సోమవారం మండలంలోని దుగ్యాల మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆరోపించారు. ఈ నెల 19వ తేదీన జిల్లా కేంద్రంలో జరుగనున్న 45వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రమావత్ లక్ష్మణ్, మండల అధ్యక్ష కార్యదర్శులు రవి, రాకేష్, కమిటీ సభ్యులు ఇద్దిరాములు, అర్జున్, మహేందర్, స్పందన పాల్గొన్నారు.

కరాటే, కుంగ్‌ఫూలో గురుకుల విద్యార్థుల సత్తా

నడిగూడెం : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో ఈ నెల 9న నిర్వహించిన నాలుగో జాతీయ స్థాయి ఆల్ స్టైల్స్ మార్షల్స్ కరాటే, కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్‌లో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. కరాటేలో అండర్– 12 విభాగంలో సీహెచ్.సోనా గోల్డ్ మెడల్, అండర్–12 విభాగంలో కుంగ్‌ఫూలో బి.చరీష్మా సిల్వర్ మెడల్, అండర్– 13వ విభాగంలో కరాటేలో డి.పవిత్ర గోల్డ్ మెడల్, అండర్–13 విభాగంలో కుంగ్‌ఫూలో టి.రోహిత సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక గురుకుల పాఠశాలలో విజేతలను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, కరాటే మాస్టర్ క్రాంతికుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.



ప్రశంసాపత్రాలు తీసుకుంటున్న నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థులు

వార్డు ఆఫీసర్లకు 'ఎల్‌ఆర్‌ఎస్' బాధ్యతలు

- ఒక్కొక్కరికి ఒక్కో వార్డు కేటాయింపు
- అదనంగా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సిబ్బంది నియామకం
- క్షేత్రస్థాయిలో వేగం పుంజుకున్న దరఖాస్తుల పరిశీలన



ఎల్‌ఆర్‌ఎస్ వివరాలు చూస్తున్న మహిళా వార్డు ఆఫీసర్లు, అధికారులు

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మున్సిపాలిటీలో లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్‌ఆర్‌ఎస్) ప్రక్రియ వేగవంతానికి యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటివరకు నత్తనడకన సాగుతూ వచ్చిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు పూనుకుంది. దీంట్లో భాగంగా వార్డు అధికారులకు ఎల్‌ఆర్‌ఎస్ బాధ్యతలు అప్పగించారు. వీరితోపాటు అదనంగా రెవెన్యూ, నీటిపారుదల శాఖలకు చెందిన ఉద్యోగులను నియమించారు.

పెరగనున్న సిబ్బంది


మున్సిపాలిటీలో 48 వార్డులుండగా ఇటీవల ప్రభుత్వం మొత్తం 28 మంది వార్డు ఆఫీసర్లను నియమించింది. అయితే కొందరికి ఒక్కొక్క వార్డు ఉండగా మరికొందరికి రెండు వార్డుల చొప్పున బాధ్యతలు అప్పగించారు. వార్డు ఆఫీసర్లకు కూడా ఎల్‌ఆర్ఎస్‌పై అవగాహన కల్పించారు. వీరితోపాటు నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు సంబంధించిన వారిని చేర్చారు. వార్డు ఆఫీసర్‌తోపాటు నీటిపారుదలశాఖ ఇంజనీర్, రెవెన్యూ ఉద్యోగి ముగ్గురు క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన వార్డుల్లో ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి లాగిన్–2 అధికారికి నివేదిస్తారు. మూడు శాఖల వారికి బాధ్యతలను అప్పగించడం వల్ల క్షేత్రస్థాయి పరిశీలనలో సిబ్బంది పెరగడంతోపాటు లక్ష్యం త్వరగా చేరుకోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

పరిశీలన ఇలా..

మున్సిపాలిటీలో అనధికార ప్లాట్ల క్రమద్ధీకరణ కోసం నాలుగేళ్ల క్రితం అధికారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. అయితే మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ సిబ్బంది కలిసి క్షేత్రస్థాయిలో వెళ్లి పత్రాలతో పాటు భూమి పరిసరాలను పరిశీలిస్తారు. అనంతరం ఎవరికి వారు వారికి ఇచ్చిన లాగిన్‌లో వివరాలను నమోదు చేస్తున్నారు. లాగిన్–1 కేటగిరీ నుంచి లాగిన్–2 కేటగిరీలో దరఖాస్తుల పరిశీలన కోసం మున్సిపాలిటీలోని పట్టణ ప్రణాళిక విభాగం అధికారి(టీపీఓ)కి పంపిస్తారు. అక్కడ ఆమోదించిన తరువాత లాగిన్–3 కేటగిరీలో మున్సిపల్ కమిషనర్ తుది ఆమోదం తెలియజేస్తారు. అప్పుడే డబ్బులు చెల్లించేందుకు అవకాశం ఉంటుంది. ఇకపోతే మున్సిపాలిటీలోని లాగిన్–1 కేటగిరీలో పట్టణ ప్రణాళిక విభాగం సూపర్‌వైజర్ (టీపీఎస్) ఒక్కరే ఉండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఇక్కడ కూడా అదనపు సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు	14,320
తిరస్కరించినవి	33
అప్రూవల్ అయినవి	2,039
పెండింగ్‌లో ఉన్నవి	1,876
నిషేధిత ప్రాంతాల్లో ఉన్నవి	1,437
లాగిన్–1	6,187(పెండింగ్)
లాగిన్–2	46
లాగిన్–3	నిల్

ఎల్‌ఆర్‌ఎస్ చేసుకోకుంటే చాలా నష్టం



భూముల ధరలు 2020 కంటే ముందు ఉన్న వాటిని పరిగణనలోకి తీసుకొని ఎల్‌ఆర్‌ఎస్‌ను వర్తింపజేస్తున్నాం. ఒకవేళ ఎల్‌ఆర్‌ఎస్ లేకుండా నేరుగా ఇంటి నిర్మాణానికి దరఖాస్తులు చేసుకుంటే కొత్తగా ఉన్న భూముల ధరలను లెక్కించడమే కాకుండా 14శాతం జరిమానాను వసూలు చేస్తాం. ఎల్‌ఆర్‌ఎస్‌ను చేయించుకోకుంటే ప్రజలకు చాలా నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇప్పటి వరకు చేసుకోని వారు ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవాలి.

– మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న నూనె వెంకటేశ్వర్లు

డిండి: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మండల భవన నిర్మాణ కార్మికులతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ఎ.దేవయ్య, బి.లింగయ్య, సత్తయ్య, ఆంజనేయులు, మల్లేష్, వెంకటయ్య, శ్రీను, కుర్మయ్య, బలరాం పాల్గొన్నారు.